గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా ప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

102106 సంపాదకుడు ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regd. No. R. 92

వేలం అమ్మకము

సిటీ సివిల్ కోర్టు అండ్ పోలీస్ కమీషనర్ ఆఫీసు యెదుట సిమెంట్ రోడ్ క్రాస్ రోడ్‌లో కాందంతమ్మల కుర్రీలు నెంబరు 22-8-556/1 నేటి నతీఫ్ ప్రతినెలకు రు. 125/- కిరాయ కన్నుచున్నది. పై అంతస్తు స్వాధీనం చేయబడును. అర్హ విధములైన పరతులతో రు 250/- కిరాయపత్రి అరశాళంగలదు. ఈ ఇళ్లు ఇప్పుడు శ్రీమతి ఆజీజ్ ఖాతూన్ భర్త కీ. శే. ఖాజాకమాలుద్దీన్ వద్ద రు. 15,725/- కు అమ్మకం దస్తావేజులోవున్నట్టి జాబితి 26-6-66 ఆదివారం ఉ॥ 10-00 గం. వేలం వేయబడును.

కమర్ అండ్ కంపెని, ఆక్షనీర్స్
హరిజాలి, 28-2-540 హైదరాబాద్

BAP

సంపుటి 19 సంచిక: 154 ** హైదరాబాదు శుక్రవారం 24-6-1966 ** 4 పేజీలు 7 పైసలు

కష్టించి పనిచేయడం, అధికోత్పత్తి సాధనే మన కర్తవ్యం



ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్న హైదరాబాద్‌కు విచ్చేసినప్పుడు బేగంపేట విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చిన దృశ్యం. దీంలో ముఖ్యమంత్రి దంపతులు గవర్నర్ దంపతులు నగర మేయర్ శ్రీమతి పరోతిని పుల్లారెడ్డి ఇతరులు కలరు.

నేటి సమస్యలకు ఇవే పరిష్కారాన్ని ఇస్తాయని ప్రధాని ప్రకటన

హైదరాబాద్, జూన్ 23

తమ ప్రభుత్వం స్ఫూర్తినాయకులగు మహాత్మాగాంధి, జవహర్లాల్ నెహ్రూ వేసిపోయిన బాటనే అనుసరిస్తున్నదని మరో మార్గం పట్టలేదని, మన ఆర్థిక విదేశాంగ విధానాలు సక్రమమైనవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడ ఉద్ఘాటించారు.

లాల్‌బహద్దూర్ స్టేడియంలో నేటి సాయంత్రం లక్షకుపైగా సమావేశమైన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రభుత్వ విధానాలపై పడనిజారు చేస్తున్న విమర్శలలో సత్యం లేదన్నారు. జాతీయ అంతర్జాతీయ అంశాలలో కీ. శే. లగు మన నాయకులు చూపిన మార్గాన్ని అనుసరిస్తున్నామన్నారు. మన్నవిధానాలను అమలుజరపడంలోనున్నిసర్దుబాట్లు అవసరంకావడం అసహజత కాదన్నారు.

మన దేశం స్వయం ఆధారితంకావడానికి కొన్ని సర్దుబాట్లు అవసరమైనా చేయకోవడంలో దోషం లేదని ప్రధాని అన్నారు. దేశ ప్రగతి సాధనలో ఎదురవుతున్న అవరోధాలను అడ్డుకుంటు అధిగమించడానికి ఇట్టి సర్దుబాట్లు అవసరం కావచ్చన్నారు. తన అభివృద్ధి కార్యక్రమాల అమలు వరచుకొనడానికి భారత దేశం విదేశీ సహాయాన్ని స్వీకరిస్తున్నది. కాని ఎల్లకాలం విదేశీ సహాయంపైనే ఆధారపడలేము. ఎదుటి పెద్ద దేశాలయినా ఇట్టి సహాయాన్ని స్వీకరిస్తాయి. విదేశీ సహాయం ఎట్టి షరతులేక దయాభిక్షకాదు. అది కేవలం ఋణాలు కాదాలు మాత్రమే. వానిని తిరిగి చెల్లిస్తామని మనకు సహాయమిచ్చేవారు గూడా స్వీయ ప్రయోజనాల దృష్టిని ఇస్తున్నారని భారతదేశంలో స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు పరిఢవిల్లడం మిగతా ప్రపంచపు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు అవసరమని వివరించారు ప్రధాని.

తాము త్వరలో కొన్ని విదేశాల పర్యటించడానికి వెళ్ళనుండటాన్ని ప్రస్తావించారు ఈ సభలో.

నగర మేయర్ శ్రీమతి పరోతిని పుల్లారెడ్డి ప్రధానికి స్వాగత వచనాన్ని పెండితో చేయబడిన లారీలారు లొమ్మను సమర్పించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ ప్రధానికి ఆంధ్రప్రదేశ్ అందరండలు సదా ఋణగలవని హామీ ఇచ్చారు నెహ్రూ స్మారక నిధికి 7 లక్షల చెక్కును ప్రధానికి అందచేశారు. ఈ బహిరంగసభకు గవర్నరు పట్టంధాను విశ్వనాథ్ హాజరయినారు.

తొలుత ప్రధాని తమ ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను ప్రస్తావించారు. కష్టించి పనిచేయడము అధికోత్పత్తి సాధించడమే నేటి సమస్యలకు పరిష్కారమార్గమని అన్నారు విదేశీ దురాక్రమణ దేశరక్షణకు మన వనరులను మళ్ళించవలసినదని ఉద్యోగు దేశపు పెక్కుభాగాలలో అనావృష్టి ఏర్పడినదని అందువల్ల ప్రజల ఇబ్బందులు పెరిగాయన్నారు. ప్రభుత్వం తన్నవనరి పరిస్థితులలోనే రూపాయి మూల్యం విలువనుతగ్గించవలసదన్నారు ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రజలు కృషిచేయాలని స్వదేశీ ఉత్పత్తులను అనుసరించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజుల పాటు పర్యటించుటకు భారత ప్రధాని నేటి ఉదయం హైదరాబాదుకు వచ్చారు

వీరు ప్రత్యేక విమానంలో వచ్చారు వీరికి వెంట డాక్టర్ యల్ రావు కూడా ఉన్నారు.

ప్రధాని శ్రీమతి అంతకు తరువాత శ్రీమతి ఇందిరా గాంధి ఆంధ్రప్రదేశ్ రావటం ఇదే ప్రథమం.

విమానాశ్రయంలో దిగగానే ప్రధానికి ఘనమైన స్వాగతం అభించింది. రాష్ట్రగవర్నరు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఇతర రాష్ట్ర మంత్రులు మేయరు శ్రీమతి పరోతిని పుల్లారెడ్డి, పలువురు అధికారులు, ఆనధికార ప్రముఖులు విమానాశ్రయానికి వచ్చారు.

ఈ పర్యటన సందర్భంలో కడప, వరంగల్, విజయవాడ, విశాఖపట్టణాలకు ప్రధాని వెళుతారు.

శ్రీమతి గాంధి వెళ్ళే విధులన్నీ చక్కగా అలంకరించబడివున్నాయి.

బాలభవన్

నేటి యువతరాన్ని పబ్లిక్‌గార్డెన్సులో ఆవిష్కరించిన బాలభవనుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభోత్సవం చేశారు ఈ బాలభవనులో అనుబంధాలు రంగస్థలం, ఈతకొలను, పిల్లలకాటేను, పత్రసంచయ విభాగం ఉంటాయి.

దేశమంతటా ఇట్టి బాలభవనాల ఏర్పరచాలని వీటివల్ల పిల్లలు లాభపడుతారని ప్రధాని అన్నారు. ఇట్టి భవనాలలో పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని చాలా మున్సిపల్ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన శాస్త్రీయ తదితర పరికరాలు గూడా ఉండవని బాలభవనులో ప్రయోగశాలలు ఉంచే వానిని బాలురు ఉపయోగించుకోగలరని ప్రధాని అన్నారు.

బాలభవనుకు ప్రారంభోత్సవము చేయవచ్చిన ప్రధానికి వేలాది బాలురు స్వాగతం చెప్పారు. ఎన్. సి. సి. బాలికలు గౌరవ వందనాన్ని సమర్పించారు. ప్రధాని సంతకాలు తీసుకున్నారు నెహ్రూ విహారకమిటి చైర్‌మన్ ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రధానికి ఫోటోల ఆల్బమ్‌ను బహూకరించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయ భవనాలు

వ్యవసాయ రంగములో శాస్త్రీయ విజ్ఞానంద్వారా మన మన అభివృద్ధిని సాధించవలసిన సమయం ఆసన్నమైనదని ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు. మన మౌలిక వ్యవసాయ విధానాలను సైన్సుఆధారంగా రూపొందించుకోవాలని సంతో ఇచ్చారు.

ప్రధాని నేడు రాజేంద్రనగర్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయ భవన నిర్మాణ శాస్త్రప్రయోగశాలను ప్రారంభించారు. మేలిరకం విత్తనాలను ఎరువులను వాడనిది మనరైతులు వ్యవసాయ ఉత్పత్తిని హెచ్చించి జాతికి సేవచేయలేరని రైతులకు తోడ్పడితేనే వారికి అవసర సహాయాన్ని ఇస్తేనే యెక్కువ పండించగలరన్నారు.

ఒక విధంగా అనావృష్టి గూడా మనకు తోడ్పడుతున్నదన్నారు. అనావృష్టివల్ల మనం మేలొంచి వ్యవసాయాభివృద్ధికి గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయానికి తొలిప్రాధాన్యాన్ని ఇవ్వాలని ఆహారధాన్యాల ఉత్పత్తి లో సాలుకు శాతాలుగు శాతం పరిపృద్ధిని సాధించామని యిది కూడా స్వల్పమైన అభివృద్ధి కాదని ప్రధాని వివరించారు. ఈ అభివృద్ధి ఇరిగేషన్ అవసరం భూములేద్యం లోకి తేవడం రైతులు పోలాలోన్ని ఇవ్వడమువల్ల సాధించామని అన్నారు.

అస్సాం వరద బాధితుల కు ప్రధానిచే అక్షరూ॥ ల విరాళం

న్యూఢిల్లీ, జూన్ 23

వరద బాధితుల సహాయార్థము అస్సాం ముఖ్యమంత్రికి లక్షరూపాయలు మాత్రంగా పద్ధ ఇవ్వగా రైలు ప్రమాదంలో మరణించినవారికోసము రూ॥ 25 వేలు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధికుడి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పంపించారు.

ప్రధానిచే సేవాసదన్ భవనాల ప్రారంభోత్సవం

హైదరాబాదు, జూన్ 23

పిల్లలు దేశసౌభాగ్యమనిచెబుతూ, వారిని ప్రాణవదంగా పెంచాలని భారత ప్రధాని అన్నారు.

ఇందిరా సేవాసదన్ అన్న అబాధశరణాలయ భవనాలకు ప్రారంభోత్సవముచేస్తూ, భారత ప్రధాని కనిన తీవితావసరాలకు కూడా నోచుకోని పిల్లలువున్నారని అన్నారు.

ఈ సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి సంగం లక్ష్మీబాయి కృషిని ప్రధాని అభినందించారు.

కచార్ జిల్లాలో 8 లక్షల మంది వరద బాధితులు

గౌహతి, జూన్ 23

కచార్ జిల్లాలో ఈసారి మంచి వృష్టివల్ల విపరీతంగా వరదలువచ్చి 8 లక్షల మందికి పైగా బాధలకుగురైనారు. వేలాది కుటుంబాలు నిరాశ్రయులయినారు ఇళ్ళూడుల పాలైనట్టు రాష్ట్ర వ్యవసాయ వరదల నిరోధక మంత్రి శ్రీ మైనుల్ హాలు చౌదరి చెల్లడించారు.

వరదలకు గురైన ప్రాంతాలలో పర్యటించిన తరాత మంత్రి చిన్న తిరిగి వచ్చారు వరదబాధిత జిల్లాల ప్రజ హృదయవిదారకంగా వుందని ఆయన చెప్పారు.

కచార్ జిల్లాకు మిగతా జిల్లాలతో సంబంధాలు లేకుండా పోయాయని, రోడ్డు, రైలు, విమాన మార్గాలు వ్యాపార రవాణా సౌకర్యాలు కూడా తెగిపోయాయని ఆయన చెప్పారు.

విద్యావిధానానికి శాస్త్రీయ ప్రాతిపదిక

సృష్టించాలని కమలా నెహ్రూ పాలిటెక్నిక్ భవనాలకు ప్రారంభోత్సవ సభలో బాలత ప్రధాని సూచన

హైదరాబాద్, జూన్ 23

విద్యావిధానానికి శాస్త్రీయ ప్రాతిపదికను సృష్టించాలని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి సూచించారు,

పన్నెండు లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన కమలా నెహ్రూ బాలికల పాలిటెక్నిక్ భవనాలకు ప్రారంభోత్సవము జరుపుతూ ప్రధాని ఈ విషయము చెప్పారు. బాలురుసంవత్సరాల క్రితము శ్రీ జవహర్ లాల్ నెహ్రూ ఈ భవనాలకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భములో జరిగిన సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షత వహించారు.

లోగడ శాస్త్ర విజ్ఞానము పరిశోధనా గారాలకే పరిమితమైయుండేది. ఇప్పుడది పరిశ్రమలు, వ్యవసాయము ఇత్యాది రంగాలకు విస్తరించినదని ప్రధాని చెప్పారు.

పాంతేశ్ విద్యార్జన యెడల బాలికలు శ్రద్ధ చూపుతున్నందుకు ప్రధాని హర్షాన్ని వెలిబుచ్చారు. భారత దేశములో వివిధరంగాలలో స్త్రీలు కార్యభారాన్ని వహిస్తున్నారని, అందుచేత ఇది మన దేశములో ఆశ్చర్యకరమైన విషయము కాదన్నారు. విదేశీయులకది ఆశ్చర్యకరముగా ఉన్నదని, తాము ప్రధానిగా ఎన్నిక కావటము మీద విదేశాలలో ఆశ్చర్యాన్ని ప్రకటించారన్నారు.

వెనుకబడిన తరగతుల కు తగు రక్షణ

ఇవ్వాలని ప్రధానికి మెమోరాండం

న్యూఢిల్లీ, జూన్ 23

వెనుకబడిన తరగతులకు ఉద్యోగాలలో సార్లు మొదలు, స్థానిక సంస్థలలో శాసన సభలలో 10 సంవత్సరాలపాటు రిజర్వేషన్ ఉంచాలని నేడిక్కడ ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని వెనుకబడిన తరగతుల అఖిల భారత ఫెడరేషన్ వారు కోరారు

మాజీ ప్రధాని శ్రీ శాస్త్రి సమర్పించిన మెమోరాండంలోని అంశాలను అమలు చేయాలని వీరు ప్రధానికి జ్ఞాపకము చేశారు.

చిన్న ఉక్కు కర్మాగారాలే ప్రయోజనకరం

అఖిల పక్ష ప్రతినిధి వర్గానికి ప్రధాని వివరణ

హైదరాబాద్, జూన్ 23

విశాఖపట్టణంలో ఐదవ ఉక్కు కర్మాగారాన్ని ఏర్పరుస్తామని వెంటనే ప్రకటించాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం నాయకత్వంలో అఖిల పక్ష కమిటీ ప్రతినిధి వర్గం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కోరింది. ఈ ప్రతినిధి వర్గం ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు కర్మాగారస్థాపన ఆవశ్యకతనువివరిస్తూ ఒక మెమోరాండాన్ని ప్రధానికి అందజేసింది. ఈ కర్మాగారాన్ని రెండు మూడు యూనిట్లుగా చేయగూడదని కూడా ఈ ప్రతినిధివర్గం కోరింది.

హైదరాబాద్ నగరశాఖ గెస్ట్ కమిటి పక్షాన ప్రధానికి అందజేసిన మెమోరాండంలోకూడా విశాఖపట్టణములో ఐదవఉక్కుకర్మాగారాన్ని ఏర్పరచాలని హైదరాబాద్‌ను పరతగతిసగరం చేయాలని ఇచ్చుటి కంటోన్మెంటును అభివృద్ధిపరచాలని కేంద్రవిభాగంలో పరిశ్రమలను ఇచ్చుట వెంకోల్పాలని నగరంలోని మురికివాడల నిర్మూలనకు కేంద్రం సహాయపడాలని కోరబడినది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం.ఎల్.ఎ. కూడా ప్రధానికి ఒక మెమోరాండం అందజేశారు. నగరంలోని నిధులు ప్రధానికి ఒక మెమోరాండాన్ని ఇచ్చారు

ప్రధాని అఖిలపక్ష ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ విశాఖపట్టణంలో పెద్ద ఉక్కుఫ్యాక్టరీని ఏర్పరచకపోతు వివిధ ప్రదేశాలలో చిన్న చిన్న ఉక్కుకర్మాగారాలు స్థాపించడమే జరుగుతుందన్నారు. ఇట్టి కర్మాగారాలను అవసరాన్ని అనుసరించి అంతే వనరులను బట్టి అభివృద్ధి పరచవచ్చన్నారు. లోహారాలాంటి కర్మాగారానికికూడా విదేశాల నుండి సహాయం లభించడము కష్టంగా ఉన్నదన్నారు.

లాల్ బహదూర్ టెక్నికల్ స్కూలుకు ప్రధానిచే ప్రారంభోత్సవము

బార్మినార్ కార్మిక యూనియన్, యజమానులచే నిధుల సమర్పణ

హైదరాబాదు, జూన్ 23

బార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం ఆధ్వర్యాన ఏర్పాటైన లాల్ బహదూర్ శాస్త్రి స్మారక టెక్నికల్ స్కూలుకు భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ప్రారంభోత్సవం జరిపారు.

ఈసందర్భంలో వీరు కీ. శే. లాల్ బహదూర్ చిత్రాన్ని ఆవిష్కరించారు కార్మికుల చిన్నమొత్తపు పొదుపు పథకానికి ప్రారంభోత్సవం జరిపారు.

ఈఉత్సవానికి కార్మికులు బహుళ సంఖ్యలో హాజరయినారు.

కంపెనీ, కార్మికసంఘం కలసి దేశరక్షణనిధికి 50 వేల రూపాయలు, నెహ్రూ జాతీయనిధికి 50 వేల రూపాయలు, శాస్త్రి సేవాసేకరకు ఐదు వేల రూపాయలు ప్రధానికి అందజేశారు.

ఈసందర్భములో ప్రసంగిస్తూ కార్మికుల చిన్నమొత్తాల పొదుపు పథకం, దేశానికిఅవసరం అని ప్రధానిఅన్నారు. జాతీయ రక్షణనిధికి, నెహ్రూ జాతీయ నిధికి పొదుపు ఇచ్చినందుకు ప్రధాని కంపెనీ యజమానులనూ, కార్మికులనూ అభినందించారు.

నిధులను సమర్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కార్మికులను అభినందించారు.

కార్మికసంఘ కార్యదర్శి శ్రీ పద్మనాభన్ ప్రధానికి స్వాగతం చెప్పారు. తమ యూనియన్ ఒక హైస్కూలుకూ, వినియోగదారుల సహకార సంఘాన్ని, సహకార పరపతి సంఘాన్ని, ఒక గృహ నిర్మాణ సహకార సంఘాన్ని, పంక్షనుపట్టణమూ నిర్వహిస్తున్నట్లుతెలిపారు

సంఘాధ్యక్షులు శ్రీ రామస్వామి కృష్ణ కార్మికందరూలు తెలిపారు.

పంజాబు మంత్రిమండలి రాజీనామా ఆమోదం

చండీగఢ్, జూన్ 23

శ్రీరామ్ కిషన్ మంత్రి మండలి రాజీనామాను పంజాబు గవర్నర్ ఉజ్జల్ సింగ్ నేటి సాయంకాలం ఆమోదించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేవరకు శ్రీరామ్ కిషన్‌ను అధికారములో ఉండవలసినదిగా కోరారు.

ముఖ్యమంత్రి ప్రయత్నం సఫలమైనది

శ్రీ సంజీవయ్యతో తాము చేసుకున్న రాజీపై శ్రీ నీలం సంజీవరెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్, జూన్ 23

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసును ఐక్యపరచుటకు శ్రీ సంజీవయ్య ప్రభృతులు నిశ్చయించుటం తమకు ఆనందముగా ఉన్నదని రక్షణశాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

మద్రాసు పోతున్న సమయములో, విమానాశ్రయంలో పత్రికావిలేకరులు, పత్రికా ప్రతినిధులు వీరికి కలుసుకొన్నారు. వీరితో ముచ్చటిస్తూ కొంతసేపు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రయత్నించిన పని నేటికి సమకూరినదని కూడా శ్రీ రెడ్డి అన్నారు.

శ్రీ సంజీవరెడ్డితో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ కూడా ఉన్నారు.

ముఖ్యమంత్రితో పంచిన అభిప్రాయభేదాలను పరిష్కరించుకోగలుగుతామని ఇన్నాళ్ళకు సమాధానం చెబుతూ, తమకు తెలిసినంత వరకూ అభిప్రాయభేదాలు లేవన్నారు. ఇక్కడ కొరకు తామేమైనా చేస్తామని చెబుతూ, పాతమిత్రులంతా ఒకచోట కలుస్తారన్న ఆశాభావాన్ని శ్రీ సంజీవరెడ్డి వ్యక్తంచేశారు

శ్రీ సంజీవయ్య తామూ వారితో కలిసి కూడా ఐక్యం కావాలని ఆశిస్తున్నారు. ఇరువురూ ఐక్యతకు మరతులు పెట్టలేదన్నారు. వీరన్నా రుప్రదర్శించిన శ్రీ సంజీవయ్యను ఇది విశిష్టగుణం చూపారు.

జనసంఘం, స్వతంత్ర పార్టీలతో పొత్తు

అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ సంబూదిప్రసాద్ వివరణ

శాలికట్, జూన్ 23

తమపార్టీ కేంద్రకమిటీ ఇవరలు ఎన్నికల మీద ఆమోదించినంత మాత్రాన జనసంఘం స్వతంత్ర పార్టీల మీద తాము అరిపోరాటాన్ని మానుకొంటామని భావించరాదని అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ సంబూదిప్రసాద్ వివరణ

నిత్యదోక్కుకోడానికి సంకల్పించిన ప్రయత్నం

జకార్తా, జూన్ 23

జనరల్ సుహార్తోకు ఒకరకంగా ఇండోనేషియా అధిపత్యాన్ని కట్టబెట్టిన తరువాత పెనిడెంటు సుకర్నో అధికారం నామమాత్రావశిష్టమై పోయింది.

మొన్న సుహార్తోను కార్యవర్గ అధ్యక్షుడుగా ఎన్నుకొన్న తరువాత సుకర్నో మన్న ఇక్కడ ఒక అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ తాను 40 సంవత్సరముల పాటు దేశ స్వాతంత్ర్యానికి, సంక్షేమానికి కృషిచేశానని సమర్థించుకున్నాడు.

కన్నీళ్ళ పర్యంతమవుతూ సుకర్నో ఉద్వేగంగా కూడా ప్రసంగించాడు.

అమెరికన్ కాంగ్రెస్‌ను ఇండోనేషియా అధికారిక సహాయం చేయవలసిందని మాతన ఇండోనేషియా మంత్రివర్గం చేసిన విన్నపాన్ని సుకర్నో వ్యతిరేకించాడు.

సోషలిస్టు దేశాలతో సహాయంపై ఆధారపడకూడదని, స్వయం సమృద్ధిని సాధించాలని సుకర్నో కోరాడు

అధికధరలను తగ్గించటానికి, స్వయంపోషకత్వంతో విదేశాల ఆధారాలను తీర్చవచ్చునని ఆయన చెప్పాడు

ఆర్థిక సహాయం అర్థించడానికి ఇండోనేషియన్ ఆర్థిక సంఘం సోవియట్ యూనియన్‌కు, యూరోప్ దేశాలకు వర్తమానంలో ఇవ్వబడు దేశాలకు ముందు సుకర్నో వ్యాఖ్యానాలు చేశాడు.

అనేకమంది ఆర్థిక నిపుణులు ఇండోనేషియా ఆర్థిక పరిస్థితి అధ్వాన్నమైనదని అభిప్రాయపడినారు.

జాతీయ ప్రాతిపదికమీద ఈ రెండు పార్టీలతో కలవేది లేదన్నారు. మితవాదకమ్యూనిస్టులవలె స్వతంత్ర పార్టీ, జనసంఘాలు కాంగ్రెసుకంటే అభివృద్ధిరోధకమైనవిగా తమపార్టీ భావించటములేదని కూడా వీరు చెప్పారు.

మద్రసా అయిజా
హైయ్యర్ సెకండరీ
స్కూల్
సుల్తాన్ బజార్ హైదరాబాదు

ఈ పాఠశాల తెలుగు మీడియమ్ 8, 9 తరగతులలో ప్రవేశమునకు విద్యార్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

హెడ్‌మాస్టర్
మద్రసా అయిజా

అంజలి
ఆనరల్ బజార్, సికింద్రాబాద్
ఫోన్: 74815
ప్రతిరోజు
ఉ॥ 10-30 లకు
ఆఖరి 8 ఆటలు
దేశద్రోహులు
(తెలుగు)
నా॥ ఎన్. టి. రామారావు, శాంతారావు కేంగి, దేవిక జానకి.
రేట్లు: 1.10 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80

17వ సంయుక్త వారం
శ్రీ ప్రొడక్షన్స్
దిల్ దియా
దర్ద్ లియా
(అన్నపూర్ణ కలర్)

నా॥ దిలీప్ కుమార్ వహీదా రెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యామ్, సజ్జన్, జానీవాకర్.
దర్శకుడు: ఎం.ఆర్. కార్దార్ సంగీతం: నౌషాద్
నౌరంగ్- హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30
మరియు ప్రకాశ్ శారదా
గుల్బర్గా బాంబేడ్
విజయ రిలీజ్

22వ మహత్తర వారం
పోస్టరల పోషణతో భక్తిభావంగా రాష్ట్రం రంగరించిన మహోజ్జ్వల వినోద చిత్రం.
శ్రీ మహా ప్రొడక్షన్స్
పరమానందయ్య
శిష్యులు
(తెలుగు)

దర్శకత్వం: సంగీతం: సి. పుల్లయ్య గంటసాల
నా॥ యస్. వి. రంగారావు, నిమ్మకాయల శివరావు, రేలంగి, విజయలక్ష్మి, లోకనాథం.
సాగర్ - హైదరాబాద్
ఆటలు: 2-15, 6-00, 9-30
ప్రకాశ్ - విజయవాడ
వెంకటేశ్వర్ - గుంటూరు
- త్వరలో విడుదల కానున్నది

తాంబ్రమాస పరాభవ సం॥
ఆషాఢ శుద్ధ పంచమి
ఉ॥ 1-20 పూర్వఫల్గుని రా॥ 8-16
ఉత్తర 6-4 వరకు
పునః రాత్రి 2-51 మొ॥ 4-7 వరకు
(అనంతపురము: 8-4-1352)
24-6-1966 శుక్రవారము

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 55251

1966 జూన్ 24 శుక్రవారం

గవర్నరు ప్రసంగం

ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సభ్యుల సంయుక్త సమావేశంలో రాష్ట్ర గవర్నరు శ్రీ థాంపై ప్రసంగించారు.

ప్రభుత్వం తలపెట్టిన పలు కార్యక్రమాలను సభ వారికి వివరించారు.

జులైమాసంలో బాగార్జున సాగరు నీటిని, తుంగభద్ర హైలెవెల్ కాలువ నీటిని సాగుకు విడుదల చేయనున్నట్లు చెప్పారు. గవర్నరు ప్రస్తావించిన కార్యక్రమాలలో కొల్లి ఆది అత్యవసరమైనది సాగునీటికి ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టుల అయకట్టు రైతులకిది "సువార్త" చెప్పవచ్చు.

1966 వ సంవత్సరం జులై నాటికి 5.7 లక్షల ఎకరాలకు నీటినివ్వగల శక్తిమేరకు నాగార్జునసాగరు నిర్మాణమవుతుంది. ఇప్పటికి రెండు లక్షల ఎకరాలకు నీటిని సరఫరా చేయగలిగే మేరకు మాత్రమే కాలువలు తవ్వినట్లు గవర్నరు చెప్పారు. ఇందువల్ల ప్రాజెక్టు ఆశించిన సౌకర్యంలో అయకట్టుదారులు మూడవవంతును మాత్రమే ఈ సంవత్సరం వినియోగించుకొనుటకు వీలుకలుగుతుందన్న మాట. ఈ విషయాన్ని గవర్నరు సూటిగా చెప్పక, డొంక తిరుగుడుపద్ధతిని అవలంబించటం శోచనీయం.

దశాబ్దంక్రితం ప్రారంభమైన తుంగభద్ర ఎగువకాలువ పథకం ఇప్పటికయినా పూర్తయి, దాని ఫలితం కరువు రాకాని తరచూ విలయవిహారంచేసే రాయలసీమ వాసులకు వినియోగపడటం సంతోషదాయకం.

పై రెండు ప్రాజెక్టుల నీరు తొలిసారిగా సాగుకు విడుదలవుతున్నది. అందుచేత, ఇంత వరకూ మెట్టగావున్న భూమిని చదునుచేసి, గట్లువేసి సాగుకు సిద్ధంచేయవలసి ఉన్నది. ఇందుకయ్యేఖర్చు, అయా ప్రాంతాల భూముల స్వభావాన్నిబట్టి వుంటుంది. ఎకరానికి రెండు వందలనుండి వెయ్యిరూపాయల వరకూ ఈ ఖర్చు ఉండవచ్చు

తమ భూములను సాగుకు సిద్ధచేయుటలో రైతులకు సహాయపడుటకని ప్రభుత్వం పరపతి సౌకర్యాలను ఏర్పాటు చేసినటు గవర్నరు చెప్పారు. కాని ఈ పరపతి సౌకర్యం, సహాయం అవసరమైన ఒక్క రైతుకూ, కౌలుదారుకూకాని, ధనికరైతులకూ, పలుకుబడి కలిగిన పెద్దలకు మాత్రమే లభిస్తున్నది. అందుచేత ఈ రెండు వర్గాల వారికి, తమ భూములకు సాగునీటిని వాడుకొనే అవకాశం లేకుండా పోతున్నది.

ఈ అప్పుల విషయంలో కౌలుదారు స్థితి మరింత హీనముగా తయారైనది. ప్రభుత్వం ఇచ్చేలప్పనులు, లేకసహకార పరపతి సంఘాలు, భూమితనఖా బ్యాంకులనుండి లభించేఅప్పులు వీరికి లభించుటకు పలుఅవరోధాలున్నాయి.

అప్పుపొందే అర్హతగల కౌలుదారుకుండాలంటే కౌలుపత్రం ఉండాలి. పై గాఆభూమి సాగుకొరకు కౌలుదారు అప్పుతీసికొనుట తనకు సమ్మతమేనని భూయజమానుడు అప్పుదరఖాస్తుపై సంతకం చేయాలి.

భూసంస్కరణ చట్టాలు వచ్చినతర్వాత, భూయజమానులు కౌలుపత్రాలు ప్రాసిఇవ్వటం లేదు. అంతా నోటిమాటలతోనే జరిగిపోతున్నది. కౌలుపత్రం ప్రాసి ఇస్తాని భూయజమాని కౌలుదారు అప్పుదరఖాస్తు మీద ఎలా సంతకం చేస్తాడు

ఈ విధంగా ప్రభుత్వం కల్పించిన ఋణసౌకర్యం బక్కరైతులకూ, కౌలుదారులకూ లభించటం లేదు. ఈ రెండు వర్గాలవారూ మొత్తం రైతులలో నూరింట 60 వంతుల వరకూ ఉంటారు.

రైతాంగంలో అత్యధిక సంఖ్యాకులైన పేదరైతులూ, కౌలుదారులూ, సాగునీటిని వినియోగించుకో లేకపోవటం చేత, ప్రాజెక్టులవల్ల లభించే కొద్ది పాటి సౌకర్యం కూడా వినియోగంకాదు; ఇందువల్ల అవారోత్పత్తి ప్రభుత్వానికాగితం మీద గుర్తించిన పరిమాణంలో జరగదు. అచేవాలు ఒక విధముగా వుంటే ఉత్పత్తులు మరో విధంగా వుంటాయి.

ప్రాజెక్టు నీటిని సదరుతున్నామని, రైతులకు ఋణసౌకర్యం కలగచేస్తున్నామని, మేలుకర్రం విత్తనాలు సప్లయి చేస్తున్నామని ప్రభుత్వం సంతృప్తి పడడంవల్ల లాభంలేదు. అయకట్టులోని ప్రతిరైతూ, ప్రాజెక్టు సౌకర్యాన్ని వినియోగించుకోవటంలోగల అవరోధాలను ప్రభుత్వం తొలగించాలి. అప్పుడే అధికోత్పత్తికి మార్గం సుగమమవుతుంది. ప్రభుత్వం ఇందుకు పూనుకోనకపోయినట్లయితే ఋణాలకని కేటాయించిన సొమ్ము ఖర్చుకాకపోవచ్చుగాని, అధికోత్పత్తిమాత్రం జరుగదు. తీవ్రమైన విద్యుత్కొరతను ఎదుర్కొంటూ కూడా ఉత్పాదక ప్రయత్నాలు అనుకున్నట్లు జరుగుతున్నట్టు సంతృప్తిపడితే లాభంలేదు. విద్యుదుత్పత్తిలో కొట్టిపారేస్తాం కంటె మనరాష్ట్రం ఎంతో వెనుకబడి వున్నది. మూడు ప్రణాళికలు అమలు జరిగిన తర్వాతకూడా నూరింట 76 గ్రామాలకు విద్యుత్ సప్లయి జరగటం లేదు.

అధునాతన యుగంలో వ్యవసాయరంగంలో విద్యుచ్ఛక్తి పాత్రనుగూర్చి ప్రత్యేకంగా వివరించనవసరంలేదు. కాపులు వంటిమైనరుఇరిగేషన్ సాధనాలు ప్రయోజనాన్ని రైతులు పొందటానికి వీలైనంత త్వరగా గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయటం అవసరం.

ఈ రంగంలో మన ఎంతో వెనకబడి వున్నామన్న విషయాన్ని విస్మరించి, 1966-67వ సంవత్సరంలో 667 గ్రామాలకు విద్యుత్సరఫరా చేయబోతున్నామని గవర్నరు ప్రకటించటం, యథార్థపరిస్థితుల విస్మరణకు సూచన.

ఉక్కు కర్మాగారం విశాఖలో ఏర్పాటుపుతుందన్న "ఆశాభావాన్ని" మాత్రమే గవర్నరు ప్రకటించారుగాని, ఉక్కు కర్మాగారం ఆంధ్రకు వస్తుందా అన్న అనుమానము కలిగే విధంగా వుంటుంది.

ఏమైనప్పటికీ, గవర్నరు రాష్ట్ర పరిస్థితులను మన ఉన్నదున్నట్లు చెప్పక అందాలా మేలు జరుగుతున్నట్టుల చెప్పటం సమంజసం కాదు.

ప్రభుత్వం సాధించిన విజయాలతోపాటు, జరిగిన లోపాలనూ, వైఫల్యాలనూ ప్రస్తావించి వాటిని సరిదిద్దుటకు ప్రభుత్వం తీసికొనే చర్యలను వివరిస్తే బాగుంటుంది. మన నాయకులకు ఇట్టి మనస్తత్వం ఇంతవరకూ అలవడకపోవటం విచారకరం.

15 ఏండ్లలో మన దేశం సాధించిన అభివృద్ధి

సామాన్యమైంది కాదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటన

మద్రాస్, జూన్ 23

దేశ ఆర్థిక పురోభివృద్ధి కృషిలో దేశంలోని వాణిజ్య మండళ్లు ప్రముఖపాత్ర వహించాయనీ, ప్రజల దృష్టి ఆకర్షించని బహుధానేక సమస్యలను గురించిన సమాచారం అందజేస్తూ, ఆర్థిక సమస్యలను ప్రజలదృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, ఎంతో సేవచేస్తున్నాయని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, మద్రాసులోని ఆంధ్ర వాణిజ్యమండలి వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

గత 15 సంవత్సరాలు, భారతదేశం స్వారాజ్యపు ఎగుమతులు పెంపొందింపజేసిన అభివృద్ధి సామాన్యమైనది కాదనీ, యీవారు మనదేశం అనేక ఉత్పత్తులు దేశంలోనే పెంపొందగల సమస్యలను ఎదుర్కొంటున్న మాట నిజమే అయినా, అందరి సహకారంతో, వాటిని పరిష్కరించ గలమన్న విశ్వాసం తమకు వున్నదని శ్రీ సంజీవయ్య అన్నారు.

ప్రణాళికాబద్ధమైన కృషి ద్వారా పారిశ్రామిక అర్థిక వ్యవస్థను రూపొందించడానికి పదిహేనేళ్లుగా కృషిసాగుతున్నదనీ, జాతీయ ప్రయోగశాలలు, పరిశోధనా శాలలూ దేశంలో నెలకొల్పబడినవనీ, అయితే అవసరమైన సాంకేతిక నైపుణ్యం, పెట్టుబడిధనం మనకు లేనందున అనేక దేశాలు యీ విషయంలో సహాయం చేయడానికి ముందుకు వచ్చాయనీ, అయితే విదేశాలుచేసిన ఆ సహాయానికి ప్రత్యక్షరూపంలో మనకు మూల్యాన్ని చెల్లించే విషయంలో అన్నట్లో ఎట్టి సమస్యలూలేవనీ, స్వదేశీయ ప్రసంచయుద్ధాలలో మంచి సప్లయిచేసిన పరుపుకు లభించిన ప్రైజ్లిగా కీలకపు ఆపారంగా వుండడమే అందుకు కారణమని కూడ శ్రీ సంజీవయ్య చెప్పారు. ఈ కడచిన్నర దశాబ్దంలో మా, మన దేశంలో అనేకరంగాలలో కొత్త పరిశ్రమలు ఫ్యాక్టరీలు నెలకొల్పబడి ఉత్పత్తులు క్రమంగా పెరిగినందున, భారీయంత్రాలకూ, దిగుమతులకూ విదేశ మారకద్రవ్యం అపారంగా కావల్సి వచ్చినదనీ దేశంలో ఉక్కు ఉత్పత్తి పెరిగినా, హెచ్చు మొత్తాలలో ఉక్కు మరి దిగుమతి చేసుకోవల్సిన అవసరం వుండనే వున్నదని శ్రీ సంజీవయ్య అన్నారు.

ప్రణాళికాబద్ధమైన కృషి ద్వారా పారిశ్రామిక అర్థిక వ్యవస్థను రూపొందించడానికి పదిహేనేళ్లుగా కృషిసాగుతున్నదనీ, జాతీయ ప్రయోగశాలలు, పరిశోధనా శాలలూ దేశంలో నెలకొల్పబడినవనీ, అయితే అవసరమైన సాంకేతిక నైపుణ్యం, పెట్టుబడిధనం మనకు లేనందున అనేక దేశాలు యీ విషయంలో సహాయం చేయడానికి ముందుకు వచ్చాయనీ, అయితే విదేశాలుచేసిన ఆ సహాయానికి ప్రత్యక్షరూపంలో మనకు మూల్యాన్ని చెల్లించే విషయంలో అన్నట్లో ఎట్టి సమస్యలూలేవనీ, స్వదేశీయ ప్రసంచయుద్ధాలలో మంచి సప్లయిచేసిన పరుపుకు లభించిన ప్రైజ్లిగా కీలకపు ఆపారంగా వుండడమే అందుకు కారణమని కూడ శ్రీ సంజీవయ్య చెప్పారు. ఈ కడచిన్నర దశాబ్దంలో మా, మన దేశంలో అనేకరంగాలలో కొత్త పరిశ్రమలు ఫ్యాక్టరీలు నెలకొల్పబడి ఉత్పత్తులు క్రమంగా పెరిగినందున, భారీయంత్రాలకూ, దిగుమతులకూ విదేశ మారకద్రవ్యం అపారంగా కావల్సి వచ్చినదనీ దేశంలో ఉక్కు ఉత్పత్తి పెరిగినా, హెచ్చు మొత్తాలలో ఉక్కు మరి దిగుమతి చేసుకోవల్సిన అవసరం వుండనే వున్నదని శ్రీ సంజీవయ్య అన్నారు.

మరి దిగుమతుల విషయంలో కూడ కొన్ని కొరతలనే వున్నాయనీ, ముఖ్యంగా రాగి, సీసం, తగరం, తుత్తునాగం కొరతగా వున్నాయనీ, భారీయంత్రాలు కూడ చాలా వరకూ దిగుమతి చేసుకోవల్సినదేనని, మన పాధన సంపద మన అవసరాలకు తగినంత లేనందున కొల్లిం పుల పరిస్థితి సంతృప్తికరంగా తీరకపోవడం జరిగిందని కేంద్ర పరిశ్రమల మంత్రి తెలియచేశారు.

విదేశీ కరెన్సీకు సంబంధించినంత వరకూ, మన రూపాయి విలువ పెరిగిపోయిందనీ, దేశంలో సరకుల ధరలు పెచ్చు పెరగడంతో, రూపాయి విలువకూ, విదేశీ కరెన్సీ విలువకూగల వ్యత్యాసాలు పెరిగిపోయిందనీ, అధికారులు నిర్ణయించిన మారకపు రేటుకూ, వ్యాపార లావాదేవీలలో మారకపు రేటుకూ సంబంధంలేదనీ, ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం పోరాటం వచ్చినపుడు విదేశ సహాయాన్ని నిలిపివేయడం ఒక సమస్యనీ, దేశంలో ఆహారపుష్టి పరిస్థితుల ఫలితంగా పప్పులు దెబ్బతిన్నాయనీ, రూపాయిమారకం విలువ తగ్గించడం

శ్రీ సంజీవరెడ్డి ఆర్థించినట్లు క్లాస్టుఫర్చేస్‌తోనయినా ఉక్కు కర్మాగారం వస్తుందని గవర్నరు స్పష్టంగా ప్రకటించలేకపోయారు. ఇందువల్ల అసలు ఉక్కు కర్మాగారం ఆంధ్రకు వస్తుందా అన్న అనుమానము కలిగే విధంగా వుంటుంది

ఏమైనప్పటికీ, గవర్నరు రాష్ట్ర పరిస్థితులను మన ఉన్నదున్నట్లు చెప్పక అందాలా మేలు జరుగుతున్నట్టుల చెప్పటం సమంజసం కాదు.

ప్రభుత్వం సాధించిన విజయాలతోపాటు, జరిగిన లోపాలనూ, వైఫల్యాలనూ ప్రస్తావించి వాటిని సరిదిద్దుటకు ప్రభుత్వం తీసికొనే చర్యలను వివరిస్తే బాగుంటుంది. మన నాయకులకు ఇట్టి మనస్తత్వం ఇంతవరకూ అలవడకపోవటం విచారకరం.

ఇరువర్గాల ఘర్షణలో ఒకరి మృతి

ఏడుగురికి గాయాలు

హైదరాబాద్, జూన్ 23

కడపజిల్లాలోని కనకలత గ్రామములో రెండువర్గాలు జిల్లెములు, తుపాకులతో ఘర్షణకుదిగినవఫలితంగా ఒకరు తనిపోయారు. పలువురు గాయపడినారు. పోలీస్ కాన్‌స్టేబుల్ ఘర్షణపడే వారిని చెదరగొట్టడానికై ప్రయత్నించగా కొన్ని గుర్రపుబండ్లు కర్రలు అంటుకున్నవట. గ్రామ మునసబు వి. రెడ్డి తీవ్రంగా సంజ్యాల కెళ్లుతుండగా 16 మంది దారికాచి తీవ్రపైకాల్పులు జరపడంతో ఇద్దరికి గాయాలు తగిలాయి. తరువాత జరిపిన వందల మందితో ఆగ్రామంలోని 50గుడిసెలకుపైగా తగలబెట్టారు. ఇద్దర్లపై కెళ్ళి గ్రామమునసబ్ పార్టీపై పదికాల్లు కాల్చారు. ఈ కాల్పులవల్ల ఒకరు మరణించాడు. ముగ్గురికి గాయాలు తగిలాయి.

నేటి తెగవారికి ప్రత్యేక రాష్ట్రం

ఏర్పరచాలని ప్రధానికి మిజో ప్రతినిధివర్గం అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 23

నిన్న వర్షాధాని ఇండియాగాంధిని కలసిన మిజోయూనియన్ పార్టీ ముగ్గురు సభ్యులప్రతినిధివర్గం ప్రత్యేకమిజోరాష్ట్రాన్ని ఏర్పరచాలంటే కోరింది. అస్సాంలోని మిజో కొండ ప్రాంతాలు, మణిపూర్, త్రిపురలలో మిజోతెగవారు ఉండే ప్రాంతాలు అనుకూరాష్ట్రంలోనేర్పాటు చేయవలసిందిగా కోరుతూ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పరచాలంటే కోరుతున్నదీ వివరించారు.

హైదరాబాద్ మాజీ విద్యామంత్రి మృతి

పోలాపూర్, జూన్ 23

హైదరాబాద్ స్టేట్ ప్రభుత్వంలో విద్యామంత్రిగా పనిచేసిన శ్రీ పూల్ చంద్ రాంచంద్ గాంధి నిన్న చనిపోయారు.

వీరి వయస్సు 65 సంవత్సరాలు. వీరు బూర్గుల మంత్రివర్గంలో సభ్యులుగా పనిచేశారు.

శ్రీ బాల్ రాజ్ మధోక్

హైదరాబాదు, జూన్ 23

ఆంధ్రప్రదేశ్‌లో పరదేశంతరఫున ఢిల్లీనుండి ఇక్కడికి 24వ తేదీన ఆనందమఠ అధ్యక్షులు శ్రీ బాల్ రాజ్ మధోక్ వస్తున్నారు. ఇక్కడ కార్యక్రమాల సమీక్షలో పాల్గొనవలసి ఉన్నదని తెలియచేశారు. అనంతరం రైలులో ఢిల్లీకు వెళ్ళుతారు.

పుంచిర్యాలలో మోటారు డ్రయివర్ల సమ్మె

హైదరాబాద్, జూన్ 23

మోటారు డ్రయివర్లు, కార్మికులు నిన్నటి దినం పుంచిర్యాలలో సాగించిన సమ్మెలో అనుమతులు, లైసెన్సులు, గుర్తింపులు కూడా పాల్గొన్నారని ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నది.

మోటారు డ్రయివర్లు, కార్మికుల కోరికలను మోటారు యజమానులు నిరాకరించిన కారణముగా ఈ సమ్మె సాగుతున్నది

శ్రీ అర్జున్ రావు నిరాహార దీక్ష ఇంకా కొనసాగుతున్నది.

పోలీసులు తట్టుకోడానికి చర్యలు తీసుకున్నారు.

శ్రీ బాల్ రాజ్ మధోక్

హైదరాబాదు, జూన్ 23

ఆంధ్రప్రదేశ్‌లో పరదేశంతరఫున ఢిల్లీనుండి ఇక్కడికి 24వ తేదీన ఆనందమఠ అధ్యక్షులు శ్రీ బాల్ రాజ్ మధోక్ వస్తున్నారు. ఇక్కడ కార్యక్రమాల సమీక్షలో పాల్గొనవలసి ఉన్నదని తెలియచేశారు. అనంతరం రైలులో ఢిల్లీకు వెళ్ళుతారు.

ప్రకటన
నిజామాబాద్ జిల్లా జడ్జీగారి కోర్టులో అపీలు A. S. NO. 16 of 1966
మండవ అపిశేషయ్య - అప్పెలెంటు
Vs
(1) పై కెంకటేశ్వర్లు
(2) మండవరాములు-రెస్పాండెంట్స్
To,
మండవ రాములు తండ్రి కిష్టయ్య హిందువు, వయస్సు 40 సంవత్సరములు, వ్యవసాయదారుడు నివాసం వాగన్నపల్లి శ్యాంప్, బోధన్ తాలూకా, నిజామాబాద్ జిల్లా.
పై అపీలు 22-7-1966వ తేదిన విచారణకు కోర్టువారిచే జాయిదా చేయబడినది. కనుక సదరు 22-7-66 తేదిన ఉదయం 11 గంటలకు మీరు స్వయముగాగాని, ప్లీడరు ద్వారాగాని కోర్టులో హాజరుకాని యెడల, పై అపీలు మీ వగోతములో విచారించబడి తీర్పునిచ్చబడునని తెలుపుటకు.
వి. సూర్యనారాయణ
అప్పెలెంటు తరపు ప్లీడరు
నిజామాబాద్ తేది: 20-6-66

నేడే చూడండి: నేడే చూడండి:
4వ సంయుక్త వారం

అమరావతి చిత్రా వారి
పాదుకా పట్టాభిషేకము
నా॥ శాంతారావు, బాలయ్య, వారణాసి, భూతిపాళ, రమణారెడ్డి, కృష్ణకుమారి, వాణిశ్రీ, సూర్యకాంతం వగైరా.
సంగీతం: ఘంటసాల
సీమ్ రాజేశ్వర్
హైదరాబాద్ నిజాంబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు సుందర్ - ఖమ్మం

అంతర్జాతీయ సమస్యలపయి డిగాల్, బ్రెజ్నేవుల చర్చలు

రెండు ఒడంబడికలు గురువారం నాడు జరిగే సూచన

మాస్కో, జూన్ 23

సోవియటు, పాన్సులు తమమధ్య సంప్రదింపులు జరుపుతూనే ఇండిగాల్ సోవియటు కమ్యూనిస్టు పార్టీనాయకులు క్రెమ్లిన్‌లు చర్చలు జరిపిన అనంతరం సోవియటు అధికార ప్రతినిధి ప్రకటించారు.

ఉభయదేశాల నాయకుల మధ్య సంప్రదింపులు తక్కువగా సాగుతున్నట్లు కూడా వీరు చెప్పారు.

యూరపు భద్రతను గూర్చి వీరు చర్చించినట్లు అధికార ప్రతినిధి చెప్పారు. ఈ సమస్య యూరపులోని అగ్రరాజ్యాలకు అసక్తికరమైనదిగా ఉండటం ఆశ్చర్యకరమైన విషయం కాదని అన్నారు.

జర్మనీ సమస్య కూడా చర్చించబడినట్లు వీరు చెప్పారు.

ఫ్రెంచి విదేశాంగ మంత్రి, సోవియటు ప్రధాని ఉభయదేశాల మధ్యనున్న ఆర్థిక సమస్యలను చర్చించారు

గురువారము నాడు ఉభయదేశాల నాయకులు శాస్త్రీయ, సాంకేతిక విషయాలపయి రెండు ఒప్పందాలను చేసుకొంటారు. వాటిలో ఒకటి రోదసీ సమస్యలకు సంబంధించినదని అంటున్నారు.

డిగాల్, క్రెమ్లిన్‌లు పలు అంతర్జాతీయ సమస్యలను చర్చించారు.

సిల్చార్ ప్యాసింజరు పట్టాలు తప్పుకొన్న వైనం

సిల్చార్, జూన్ 23

సిల్చార్ వెళ్ళే ప్యాసింజరు రైలు పరదలో చిక్కుకొని జరిగిపోయింది. దానిలో 400మంది ప్రయాణికులు ఉన్నారు.

రైలుపట్టాలమీద దాటికిపక్కలా నిలుచుండేచోట రైలుఆపివేయబడింది. ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారు.

మధ్యప్రదేశ్‌లో కాటకస్థితి మెరుగు

భోపాల్, జూన్ 23

గత వందరోజుల్లో ఏవాడు రాని కాటక పరిస్థితులు ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో క్రమంగా తొలగిపోతున్నాయి.

ఇటీవల రాయ్‌పూర్, బిలాస్‌పూర్, భోపాల్ జిల్లాలలో భారీవర్షాలు కురిసి పాడుపడిన పరిస్థితులు అనుకూలముగా పరిణమించాయని వార్తలు తెలుపుతున్నాయి.

కార్యాలయాల మార్పు

హైదరాబాదు, జూన్ 23

ఆదిలాబాద్ రోడ్డులో యింతవరకూ వుండిన పరిశ్రమలు శాఖ అధ్యక్షుడు (గ్రామీణ) శాఖ అదనపు డైరెక్టర్ కార్యాలయం హైదరాబాదు, హిమాయత్‌నగర్‌లోని 3-6-16 నంబరు గల కొత్త భవనంలోకి మార్చబడినవి.

విజయవంతమైన 4వ సంయుక్త వారం
వారు చిత్రా సమర్పించు * మమత * (తమ్మారెడ్డి కంబర్)

నా॥ అశోక్ కుమార్, దేవ్ ఆనంద్, సుచిత్రా సేన్, శాంతిపాద భట్టాచార్య, పహాడి సన్యాల్, జీవన్, అనిల్ చటర్జీ, భాయాదేవి, ప్రతిమాదేవి, బిపిన్ గుప్త, జహార్ రాయ్.
దర్శకత్వం: అనిల్ చేన్ సంగీతం: రోషన్ పాటలు: మజ్రూ
జమ్‌ఖుద్ మహల్ హైదరాబాద్ రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
మినర్వా నిజాంబాద్ రోజూ 3 ఆటలు: 3-15, 6-15, 9-30
ఆటల సమయాలలో ఉన్నత 2 తరగతులకు అడ్వాన్సు బుకింగ్
